## అసిన్‌కు డిమాండ్

హీరోయిన్ అసిన్ నటించిన మజా, గజిని, శివకాశి చిత్రాలు వరుసగా విజయం సాధించడంతో అసిన్‌కు తమిళ, తెలుగు సినీపరిశ్రమలో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు నిర్మాతలు ఆమెను తమ చిత్రాల్లో బుక్ చేసుకునేందుకు క్యూలు కడుతున్నారు. విజయాలపరంపరలో అవకాశాలు కూడా చేతికి అందివస్తుండటంతో అసిన్ కూడా తన పారితోషికాన్ని అమాంతంగా పెంచినట్లు వార్త. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనుకుందేమో ఒక్కో చిత్రానికి ఆమె దాదాపుగా 40 లక్షలకుపైగా డిమాండ్ చేస్తున్నట్లు పరిశ్రమవర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా కృష్ణవంశీ డైరెక్షన్‌లో ఆమె నటించిన చక్రం చిత్రం కూడా సక్సెస్ అవుతుందని అసిన్ ధీమాగా చెబుతోంది. తాను నటించిన చిత్రాలు అధిక లాభాలను తెచ్చిపెడుతుండటంతో అసిన్ ఇప్పుడు చుక్కల్లో తారగా మెరిసిపోతోంది. తన ఇమేజ్ బాగా ఉన్నందున తనకు ఇప్పట్లో ఏమీ ఢోకా లేదని ఆమె పేర్కొంటోంది.





### కంచిపట్టుతో

# మగువకు అందం

మహిళల మనసును దోచే చీరల్లో తొలిస్థానం కంచిపట్టు చీరదే. ఆ తరువాతే మిగతా చీరలు. ఏ శుభకార్యక్రమాలకైనా కంచిపట్టుచీర ధరించడానికే మహిళలు మక్కువ చూపుతారు. పెళ్లి కార్యక్రమమైనా, బర్త్‌డే ఫంక్షన్‌కైనా, లేదా ఏ పండుగకైనా మహిళలు కంచి చీరనే ధరించడానికి ఇష్టపడుతారు. మగువలు మక్కువ చూపే ఈ కంచి చీరకు ఎప్పుడూ డిమాండే.

...తరువాయి 13వ పేజీలో

